బస్టాండ్ వద్ద అన్ని బస్సులూ ఆపాలి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మెయిన్ బజార్‌లో ఉన్న బస్టాండ్ వద్ద బస్సులు ఆపాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్ వద్ద ఆటోలు నిలపకుండా చూడాలని, ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలన్నారు. 1977లో అప్పటి ఎంఎల్ఎ ఆళ్ల హనుమంతరావు తల్లి మాణిక్యాంబ తన భర్త రామన్న జ్ఞాపకార్థం దీన్ని నిర్మించారని తెలిపారు. నిడదవోలు డిపో నుంచి రాజమహేంద్రవరం, కాకినాడ, ఏలూరు, ద్వారకాతిరుమల, జంగారెడ్డి గూడెం, పోలవరం, నరసాపురం, నిడదవోలు, భీమవరం వెళ్లేందుకు ఈ బస్టాండ్ అనుకూలంగా ఉండేదన్నారు. కొన్ని బస్సు రూట్లను మార్చడంతో పోలవరం, నిడదవోలు తప్ప మిగిలిన బస్సులు ఇక్కడికి రావట్లేదన్నారు. ఫలితంగా ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారనన్నారు. రాజమహేంద్రవరం వెళ్లేందుకు బస్సులు ఉండట్లేదని పలువురు తెలిపారు. అలాగే ద్వారకా తిరుమలకు బస్సు సర్వీసు నడపాలని పలువురు కోరుతున్నారు.

యువగళం ప్రారంభం

- పొదలాడ నుంచి లోకేష్ యాత్ర
- భారీగా తరలి వచ్చిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - రాజోలు, మామిడికుదురు, అమలాపురం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర మళ్లీ ప్రారంభమైంది. చంద్రబాబు అరెస్ట్ అనంతరం నిలిచిన పాదయాత్ర 79 రోజుల సుదీర్ఘ విరామం అనంతరం సోమవారం రాజోలు మండలం పొదలాడ నుంచి యాత్రను లోకేశ్ ప్రారంభించారు. పాదయాత్ర పునఃప్రారంభం సందర్భంగా పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పొదలాడకు చేరుకున్నారు. గతంలో నిర్దేశించిన మార్గంలో కాకుండా ఈ సారి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రాజోలు, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ నగరం, కాకినాడ గ్రామీణం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా యాత్ర సాగేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. పాదయాత్రలో భాగంగా రాజోలులోని తాటిపాక సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సంక్షోభాలు, పోరాటాలు టిడిపికి కొత్త కాదన్నారు. 10 ఉమ్మడి జిల్లాల పరిధిలో 2,853 కిలోమీటర్లు మేర ఇప్పటికే పాదయాత్ర చేశానన్నారు. అన్ని రంగాల వారి సమస్యలను తెలుసుకున్నానని తెలిపారు. చంద్రబాబుపై, తనపై వందల కేసులు పెడుతున్నారన్నారు. వాటికి భయపడేది లేదన్నారు. వైసిపి పాలనలో దళితుల మానప్రాణాలకు రక్షణ కరువైందన్నారు. ఎంత మంది ఎస్‌సి బిడ్డలను పొట్టన పెట్టుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయని, ఒక్క బటన్ నొక్కగానే ఖాతాలో రూ.10 పడుతుందని, రెడ్ బటన్ నొక్కగానే అదే ఖాతా నుంచి రూ. 100 మాయమవుతుందన్నారు. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు, బస్‌ఛార్జీలు మూడుసార్లు పెంచారన్నారు. చెత్తపై కూడా పన్నులు వేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని చెప్పి జగన్ మోసం చేశాడన్నారు. జాబ్ క్యాలెండర్ జాడే లేదన్నారు. డిఎస్‌సిని పూర్తిగా మరిచారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి మహాశక్తి ప్రకటించారన్నారు. ఈ పథకాలను ఒక్కొక్కటిగా ఆయన వివరించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ, ప్రయివేటు, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు ఇస్తామని ప్రకటించారు. పెండింగ్ పోస్టులన్నీ భర్తీ చేస్తామన్నారు. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నారన్నారు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు అన్నారు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి, టిడిపి అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. త ా వ ం ం అధికారంలోకొచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇసామన్నారు.

పాదలాడలో లోకేష్ పాదయాత్ర(ఇన్‌సెట్‌లో తాటిపాక సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతున్న లోకేష్

లోకేష్‌కు హారతులు పడుతున్న మహిళలు

వికలాంగునితో మాట్లాడుతూ....

ఓఎన్‌జిసి ప్రమాద బాధితులను ఆదుకుంటాం

యువగళం పాదయాత్రలో పి.గన్నవరం నియోజకవర్గం నగరం గ్రామానికి చెందిన ఓఎన్‌జిసి, గెయిల్ బాధితులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. 2014 జూన్ 27న జరిగిన అగ్నిప్రమాదంలో 22 మంది చనిపోయారని, అనేకమంది క్షతగాత్రులయ్యారని తెలిపారు. గెయిల్ యాజమాన్యం బాధితులు, గ్రామస్తులకు అప్పట్లో ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. ప్రమాదం జరిగిన పదేళ్లయినా ఓఎన్‌జిసి, గెయిల్ అధికారులు ఇప్పటివరకు బాధితులను ఆదుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కష్టనష్టాలు ఉన్నప్పటికీ దేశాభివృద్ధి దృష్ట్యా ఇక్కడ ప్రజలు ఓఎన్‌జిసి, గెయిల్ సంస్థలకు సహకారం అందిస్తూ వస్తున్నారు. ప్రమాదం సంభవించినపుడు బాధితులను ఆదుకోవాల్సిన పూర్తి బాధ్యత చమురు సంస్థలదేనన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక పేలుడులో ధ్వంసమైన దేవాలయాలు, ముస్లిం పంజాల స్థానంలో కొత్తవి నిర్మిస్తామని, ఓఎన్‌జిసి, గెయిల్ అధికారులతో మాట్లాడి బాధితులు, నగరం గ్రామస్తులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలుచేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. పాదయాత్రలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, నాయకులు హరీష్‌మాథూర్, నిమ్మకాయల చిన్నరాజప్ప, చిక్కాల రామచంద్రరావు, అయితాబత్తుల ఆనందరావు, రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎస్.లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ మాధవీలత

ఓటు అందరి ప్రాథమిక హక్కు

ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం అవసరం

కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఓటర్లను చైతన్యం పర్చి రానున్న ఎన్నికలలో తప్పకుండా ఓటు హక్కు వినియోగించేలా అవగాహన కల్పిద్దామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పిలుపునిచ్చారు. 'స్వీప్' కార్యాచరణలో భాగంగా సోమవారం కలెక్టరేట్ నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం హర్లిక్స్ ఫ్యాక్టరీ నుంచి బొమ్మూరు సెంటర్ మీదుగా డి మార్ట్ వరకు బైక్ ర్యాలీలో చేపట్టారు. తొలుత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కియోస్కోను జెసితో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఓటు హక్కు విలువ, సద్వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రతి ఏడాదీ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి కొత్తగా ఓటర్లను నమోదు చేస్తున్నారన్నారు. దీన్ని సద్వినియోగం కోరారు.జెసి ఎన్.తేజ్‌భరత్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నియోజక వర్గంలో జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా బైక్ నడిపి యువతను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్, డిఆర్ఒ జి.నరసింహులు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎం.భానుప్రకాష్, పి.సువర్ణ, నియోజక వర్గ ఓటు నమోదు అధికారి ఎస్. సరళా వందనం, స్పెషల్ ఆఫీసర్ కెఎస్.జ్యోతి, డిఇఒ ఎస్.అబ్రహాం, తహశీల్దార్లు పాల్గొన్నారు.

కియోస్కును ప్రారంభిస్తున్న కలెక్టర్ మాధవీలత

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా రూ.5 లక్షల విలువగల సర్జికల్ పరికరాలను సామాజిక ఆరోగ్య కేంద్రాలకు అందించామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆరు సిహెచ్‌సిలకు ఈ పరికరాలను జెసి ఎన్.తేజ్‌భరత్ ఆధ్వర్యంలో డిసిఎస్‌హెచ్ డాక్టర్ ఎస్.సనత్‌కుమారి ద్వారా ఆమె వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని సామాజిక కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు ద్వారా రు.5 లక్షల విలువైన పరికరాలను గోకవరం, కడియం, అనపర్తి, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం సిహెచ్‌సిలకు అందించామన్నారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన పరికరాలను ఇఎన్‌టి, ఆర్థోపెడిక్, ఉదర సంబంధిత శస్త్రచికిత్సలకు ఉపయోగించే వీలుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జి.నరసింహులు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎం.భానుప్రకాష్‌రెడ్డి, పి.సువర్ణ, వైద్య అధికారులు, సిహెచ్‌సి వైదుయలు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నిర్ణీత కాల వ్యవధిలో అర్జీల పరిష్కారం

స్పందనలో కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

స్పందనలో వచ్చే అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కారించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందనలో ఆమె పాల్గొన్నారు. జెసి ఎన్.తేజ్‌భరత్, డిఆర్ఒ జి.నరసింహులతో కలసి ఆమె ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి సోమవారం స్పందనతో పాటూ మండల స్థాయిలో నిర్వహిస్తున్న 'జగనన్నకు చెబుదాం' అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. సోమవారం నిర్వహించిన స్పందనకు 121 అర్జీలు వచ్చాయన్నారు. జిల్లా అధికారులందరూ అర్జీలు పట్ల అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. జగనన్నకు చెబుదాం వెబ్‌సైట్ ద్వారా 1902 నెంబర్‌కు కాల్ చేసి సమస్యలను తెలియజేస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు లాగిన్ ఓపెన్ చేసి పరిష్కరించాలన్నారు. 2024 ఫిబ్రవరిలో మెగా మేళా నిర్వహించనున్నందున గృహ నిర్మాణ శాఖాధికారులు వారికి కేటాయించిన లక్ష్యాల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామినాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎం.భానుప్రకాష్‌రెడ్డి, పి.సువర్ణ, డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఒ డాక్టర్ ఎం.సనత్‌కుమారి, సిపిఒ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, డ్వామా పీడీ పి.జగదాంబ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కె.విజయ కుమారి, డిఇఒ ఎస్.అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ కె.మాధవీలత

నగరపాలక సంస్థలో 15 అర్జీల స్వీకరణ

సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో 15 అర్జీలను స్వీకరించామని కమిషనర్ దినేష్‌కుమార్ తెలిపారు. పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ తదితర అంశాలపై 15 వినతులు స్వీకరించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి, సిటీ ప్లానర్ జివిఎస్ఎన్.మూర్తి పాల్గొన్నారు. అలాగే సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.సుగుణ, సూపరింటెండెంట్ జిఎల్ఎస్.దేవి, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమంపై ప్రజలు సంతృప్తి: మంత్రి వనిత

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలందరూ పూర్తి సంతృప్తికరంగా ఉన్నారని హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 168వ రోజు కొవ్వూరు రూరల్ ఆరికిరేవులలో ఆమె పర్యటించారు. ఇంటింటా తిరిగారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలుకరించారు. వారి బాగోగులను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఆరికరేవుల గ్రామ పెద్దల నుంచి వచ్చిన వినతులపై ఆమె స్పందించారు. గోదావరి నదీ తీరాన శ్మశాన వాటిక, పిల్లలకు ఆట స్థలం కేటాయింపు వంటి అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంచానికే పరిమితమైన మారిశెట్టి వీరవెంకట సత్యనారాయణ, చిన్న నాగమణి దంపతుల కుమారుడు మారిశెట్టి వెంకన్న(27)ను పరామర్శించారు. వికలాంగుల పెన్షన్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడానికే ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కుల, మత, ప్రాంత, రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమం అందిస్తున్నామన్నారు. అర్హత ఉండి పథకం అందకపోతే తన దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్నమంత్రి తానేటి వనిత

ఎన్నికైన ఎస్ఎఫ్ఐ నగర నూతన కమిటీతో జిల్లా నాయకులు

ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షునిగా జోసెఫ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎస్ఎఫ్ఐ రాజమహేంద్రవరం నగర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం.జోసెఫ్, కె.జ్యోతిర్మయి ఎన్నికయ్యారు. నూతన కమిటీ సోమవారం ఎన్నికైంది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రాంబాబు, ఎన్.రాజా, జిల్లా సహాయక కార్యదర్శి వై.భాస్కర్ పాల్గొన్నారు. 12 మందితో నగర కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మహేష్, సహాయక కార్యదర్శిగా మువిల, కమిటీ సభ్యులుగా దుర్గ, సాహితి, మేరీ, స్వేచ్ఛ, సత్య, కనక, సంజు, సురేష్ ఎన్నికయ్యారు.

పాఠాలు బోధిస్తున్న డివైఇఒ నారాయణ

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని, పరీక్షల సమయంలో మాత్రమే కాకుండా ఎప్పటి పాఠాలు అప్పుడే చదువుకోవాలని రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ఇవిబిఎన్.నారాయణ హితవు పలికారు. స్థానిక విద్యా నగర్‌లోని శ్రీ నాగరాజా మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలను ఆయన సోమవారం సందర్శించారు. విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించారు. అన్ని సబ్జెక్టుల నోట్ బుక్స్ అప్‌డేట్‌గా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నతాధికారులు ప్రత్యేకించి నోట్ బుక్స్‌ను కూడా పరిశీలిస్తున్నారని తెలిపారు.కొందరు విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. గణితంలో కొన్ని సందేహాలను స్వయంగా బోర్డ్‌పై రాసి నివృత్తి చేశారు. సమ్మెటివ్-1 పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు నూరుశాతం హాజరై పరీక్షలు రాయాలన్నారు. ఆయన వెంట హెచ్‌ఎం టి.చక్రధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

హైవేపై ప్రమాద స్థలాల పరిశీలన

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలంలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై తరచు జరుగుతున్న ప్రమాదాల స్థలాలను ఎస్‌పి జగదీష్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. పోలవరం కుడికాలువ నుంచి అనంతపల్లి ఫ్లైఓవర్ వరకు, అచ్చన్నపాలెం ఎస్‌సి కాలనీ వద్ద, పుల్లలపాడు వద్ద హైవే క్రాస్ రోడ్, ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు బలుసు దామోదరావు, పాతూరి వరప్రసాద్, మద్దిపాటి ప్రసాద్, అల్లూరి శేషగిరిరావు, నందమూరి రాంబాబు తదితరులు ఎస్‌పిని కలిసి అక్కడ ప్రమాద పరిస్థితులను వివరించారు దీనిపై స్పందించిన ఎస్‌పి 24 గంటల్లో ఇప్పటివరకు జరిగిన ప్రమాదాలకు సంబంధించిన పూర్తి వివరాలు తనకు అందజేయాలని స్థానిక సిఐ నున్న రాజును ఆదేశించారు. రోడ్ క్రాస్‌ను బంద్ చేయించి రైతులు పుల్లలపాడు గ్రామం నుంచి రోడ్డుకు ఇరువైపులా వెళ్లేందుకు ప్రత్యామ్నాయం చూపాలని సంబంధిత అధికారులకు సిఫార్స్ చేస్తానన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎస్‌పి జగదీష్

రమాదేవి కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి -దేవరపల్లి

శీలబోయిన రమాదేవి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు టిపి.లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం దేవరపల్లి పిహెచ్‌సి వద్ద జరుగుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఆమె మాట్లాడుతూ రమాదేవి మతి చెంది 13 నెలలైనా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు ఆశా వర్కర్లు చేస్తున్న పోరాటానికి అంగన్వాడీ యూనియన్ గా సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు గుండా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే రమావతి చనిపోయిందని కనీస బాధ్యత లేకుండా అధికారులు ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు సమ్మెకు మద్దతుగా సమీస్ర గూడెం చాగల్లు పీ హెచ్ సీ ఆశ వర్కర్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ మండల నాయకులు కే రత్నాజీ ఆశా యూనియన్ నాయకులు మల్లెపూడి వెంకటలక్ష్మి కె ప్రసన్న ఆశాలు తర్లపాటి ఇందిరా షేక్ హసీనా మడతల రాణి అక్క వత్తుల మంగతాయారు మద్దాల ఆదిలక్ష్మి పాక వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు,

మాట్లాడుతున్న అంగన్‌వాడీ నాయకులు లక్ష్మి



ఎన్ఎస్ఎస్ ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ రామచంద్ర

ఎన్‌సిసి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

76వ ఎన్‌సిసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 18 ఆంధ్ర ఎన్‌సిసి బెటాలియన్ ఆధ్వర్యంలో రాజమండ్రి సెక్టార్ పరిధిలోని ఎన్ఎస్ఎస్ కేడెట్లు సైకిల్ ర్యాలీ నిర్వహించారని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర తెలిపారు. ఈ సంద్భంగా ఆయన మాట్లడుతూ రాజమహేంద్రవరం పరిధిలో గల ఆర్ట్స్ కళాశాల, రాజీవ్ గాంధీ డిగ్రీ కళాశాల, పేపర్ మిల్లు స్కూల్, బివిఎం పబ్లిక్ స్కూల్స్‌లో 200 మంది ఇందులో పాల్గొన్నారని తెలిపారు. ఆరోగ్యం, సైక్లింగ్‌పై నగర ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీని నిర్వహించారన్నారు. వై.జంక్షన్, కంబాల చెరువు, దేవి చౌక్, పేపర్ మిల్లు, రాజీవ్ గాంధీ డిగ్రీ కళాశాల, బిజిలి ఐస్ ఫ్యాక్టరీ, ఫుడ్ స్ట్రీట్ మీదుగా ఆర్ట్స్ కళశాల వరకు సైకిల్ ర్యాలీ జరిగిందన్నారు. ఈ ర్యాలీని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేజర్ రమేష్, లెఫ్టినెంట్ డాక్టర్ ఈసుబ్ బాషా షేక్, నాయబ్ సుబెదార్ చైన్ సింగ్ హావల్దార్లు రఫిజానీ, దిలీప్ పున్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుల సెల్ఫీ(ఫైల్)

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఒడిశాకు చెందిన రంజాన్ కుమార్‌రౌత్ తండ్రి సివిల్ కాంట్రాక్టర్ కావడంతో హైదరాబాదులో స్థిరపడ్డారు. పందిరి రోహిత్ హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. వీరు బిటెక్ పూర్తి చేశారు. ఇరువురు మంచి స్నేహితులు. రంజన్ కుమార్ తండ్రి అన్నవరంలో సివిల్ పనులు నిర్వహిస్తున్నాడు. వాటిని చూసేందుకు స్నేహితులిద్దరూ ఆదివారం రాత్రి హైదరాబాద్లో ద్విచక్ర వాహనంపై బయలు దేరారు. సోమవారం ఉదయం 7:30 సమయంలో గోపాలపురంలో నేషనల్ హైవేకి చేరుకున్నారు. కరిచర్లగూడెం సమీపంలో గోపాలపురం వైపు వచ్చేసరికి విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రంజన్ కుమార్‌రౌత్(24) అక్కడికక్కడే మృతి చెందాడు. రోహిత్ తీవ్రంగా గాయపడ్డారు. 108 సిబ్బంది రోహిత్‌ను సిహెచ్‌సికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రోహిత్(24)మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ పరిశీలించారు. మృతదేహాలను దేహాలను కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఎస్‌పి పి.జగదీష్ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను ఎస్ఐ సతీష్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. హైవే మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. హైవేపై ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి తగిన జాగ్రత్తలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - పెద్దాపురం

తాళాలు వేసి ఉన్న ఇంటిలో సోమవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇంటిలో అన్ని వస్తువులు, దుస్తులు దగ్ధం అయ్యాయి. స్థానిక శోభా థియేటర్ సమీపానికి చెందిన పాత్రికేయుడు, ఇంటి యజమాని విల్సన్ రాయ్, ఆయన భార్య అంగన్‌వాడీ కార్యకర్త ప్రియా రంజనీలు ఇంటిలో లేని సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో వారు కట్టుబట్టలతో మిగిలారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే అగ్నిమాపక అధికారి శ్రీహరి జగన్నాథ్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. సుమారు రూ.5 లక్షలు ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని బాధితులు తెలిపారు. ఈ ప్రమాదం వార్త తెలిసిన వెంటనే జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మల బాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పెదిరెడ్ల పద్మావతి, జాగారపు సూర్య కుమారి, మేరీ కుమారి, ప్రవీణ, బేబీ కుమారి, సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు, తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

అగ్నిప్రమాదంలో వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి -ఐ.పోలవరం

మండలంలోని కొమరగిరి పంచాయితీ లైన్‌పేటలో తాటాకిల్లు దగ్ధమై ఆ ఇంటిలో ఉన్న వృద్ధురాలు మరణించిన సంఘటన ఆదివార అర్ధరాత్రి చోటు చేసుకంది. గ్రామానికి చెందిన నాగాబత్తుల వెంకాయమ్మ(80) తన తాటాకింటిలో నిద్రిస్తున్న సమయంలో కిరోసిన్ దీపం అంటుకొని ఇల్లు దగ్ధమైంది. చుట్టుపక్కల వారు గమనించి అగ్నిమాపక సిబ్బంది సాయంతో మంటలను అదుపు చేశారు. అప్పటికే ఆమె మరణించింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఐ.పోలవరం ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు.

ఎసిబికి పట్టుబడ్డ డిప్యూటీ తహశీల్దార్, విఆర్ఓ

ఎసిబికి చిక్కిన డిటి, విఆర్ఓ

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండల డిప్యూటీ తహశీల్దార్, విఆర్ఓ రూ.23 వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కారు. మండలంలోని సోమరాయణంపేటకు చెందిన రైతు బుద్ధ జయ ఆదినారాయణ లాండ్ రికార్డ్ పని చేసేందుకు మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, విఆర్ఓ వై.లక్ష్మీదేవి రూ.23 వేలను డిమాండ్ చేశారు. దీంతో ఆ రైతు ఎసిబి అడిషనల్ ఎస్‌పి సౌజన్యను సంప్రదించారు. ఎసిబి అధికారులు వేసిన వలలో వారిద్దరూ సోమవారం చిక్కారు. పాలెం గ్రామంలో రూ.23 వేల లంచాన్ని తీసుకుంటుండగా వారిద్దరినీ ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

పారిశుధ్య కార్మికునికి పాము కాటు

ప్రజాశక్తి - గోపాలపురం

తాళ్లపూడి మండలం అన్నదేవరపేటకు చెందిన చాకర్ల జయరాజు అదే పంచాయతీలో పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా చెత్తను తొలగించే క్రమంలో కలిపై తాచుపాము కాటుకు గురయ్యాడు. వెంటనే అతన్ని గ్రామంలో పిహెచ్‌సికి తరలించారు. అక్కడ యాంటీ వీనం ఇచ్చి మెరుగైన వైద్యం కోసం గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. డాక్టర్ చైతన్యరాజు వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన తెలిపారు.

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి చర్యలు

అధికారుల సమావేశంలో కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దృష్ట్యా 2024 నాటికి ఇళల నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూపొందించిన 4 దశల కార్యాచరణ ప్రణాళిక అమలు దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎన్నికలు, హౌసింగ్, రీసర్వే, ధాన్యం సేకరణపై క్షేత్ర స్థాయి అధికారులతో కలెక్టర్ మాధవీలత, జెసి తేజ్‌భరత్, డిఆర్ఓ జి.నరసింహులు ప్రగతి నివేదికపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండో దశ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి 13,669 ఇళ్లకు 1,505 పూర్తి చేశారన్నారు. మిగిలిన లక్ష్యాలను సాధించడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు 4 దశల్లో ప్రణాళిక సిద్ధం చేశామని డిసెంబర్ 1 నుంచి జనవరి 31 వరకు క్షేత్ర స్థాయి సందర్శన చేసి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆ మేరకు రూట్ మ్యాప్ సిద్ధం చేసి మండల పరిధిలోని అధికారులకు, సమన్వయ శాఖలకు లక్ష్యాల గురించి వివరాలు అందజేసినట్లు పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

ఎన్నికల ముందస్తు ప్రక్రియపై జిల్లా పరిధిలో 145 సెక్టోరియల్ రూట్ ఆఫీసర్స్ రిజర్వ్‌తో కూడిన 166 మందిని నియమించాల్సి ఉందన్నారు. ఇప్పటికే ఆయా సెక్టర్, రూట్‌లకు అనుగుణంగా మ్యాప్ వివరాలు అందాయన్నారు. సమస్యాత్మక పిఎస్‌లకు చెందిన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఓటరు నమోదుపై స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా 18-19 ఏళ్ల మధ్య వారిని నమోదు చేయాల్సి ఉందన్నారు. పది ఓట్లు మించి ఓటర్లు ఉన్న 55 పిఎస్ పరిధిలోని 81 ఇళ్లలో 978 ఓటర్లను గుర్తించామన్నారు. 48 గంటల్లో ఆ వివరాలు నిర్ధారించి ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

స్టేజ్ కన్వర్షన్‌లో 9,552 ఇళ్లు ఉన్నాయని, గత వారంలో 5,337 ఇళ్ల పనుల్లో పురోగతి సాధించారని కలెక్టర్ తెలియ చేశారు. 3వ దశ రీ సర్వేలో భాగంగా 56 గ్రామాలకు 17 గ్రామాల్లో పూర్తి చేయగా 39 గ్రామాల్లో పురోగతి ఉన్నాయన్నారు. జెసి ఎన్.తేజ్‌భరత్ తెలిపారు.

ఖరీఫ్ ధాన్యం సేకరణ నేపథ్యంలో ఎటువంటి ఫిర్యాదులొచ్చినా పరిష్కారం చూపాలన్నారు. 53 ఫిర్యాదులలో 50 పరిష్కారం చూపామన్నారు. మిగిలిన 3పై కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 231 ఆర్‌బికెలకు 190 కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయన్నారు. కొనుగోలు చేసిన 24 గంటల్లో నగదు రైతు ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ పంట ఉత్పత్తులు అమ్మకం

ప్రజాశక్తి - సీతానగరం

సరుకులను కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో స్టాల్ నిర్వహించారు. కూరగాయలు, వరి, ఆకు కూరలు వంటివి స్టాల్స్‌లో అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు గోదావరి జిల్లా మార్కెటింగ్ ఎన్.ఎఫ్.ఎ వరలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రస్తుత కాలంలో పురుగుల మందులతో పండిస్తున్న ఆహార పదార్థాల వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ ఉత్పత్తులు ప్రోత్సహిస్తుందన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా ఆరోగ్య వంతులు కావాలన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ స్టాల్‌కు విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకం జరుగుతుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం యూనిట్ ఇన్‌ఛార్జి కె.రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి రాజానగరం

సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ జక్కంపూడి రాజా

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడం ప్రభుత్వ లక్ష్యం అని రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో వెలుగుబందలో రూ.5కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రం, రాధేయపాలెంలో రూ.2.64 కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వెలుగుబందలో ఉప విద్యుత్ కేంద్రం ద్వారా నిర్మాణంతో పాత వెలుగుబంద గ్రామంలో జగనన్న లేఔట్లో 11,300 ఇళ్లకు నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. రాధేయపాలెం గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం ద్వారా కొత్తతుంగపాడు, పాతతుంగపాడు గ్రామాలతో పాటు సుమారు 5 గ్రామాల ప్రజలకు, రైతులకు లో వోల్టేజ్ సమస్య సమసిపోతుదన్నారు. త్వరలో కోరుకొండ మండలం నరసాపురంలో రూ.3.5కోట్లతో ఉప విద్యుత్ కేంద్రం, సీతానగరం మండలం చిన కొండేపూడిలో రూ.3.68 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం పనులు జరుగుతాయన్నారు. ఆయన వెంట ఇఇలు శ్రీధర్ వర్మ, వై.డేవిడ్, డిఇఇలు పి.సన్యాసిరావు, టివిఎస్.రామకృష్ణ, ఎఇ వైవివి.సుబ్రహ్మణ్యం, వైసిఇప రాజానగరం మండల కన్వీనర్ దూలం పెద్ద, జడ్‌పిటిసి సభ్యులు వాసంశెట్టి పెద్ద వెంకన్న, గంగిశెట్టి సోమేశ్వరరావు గండి నాని బాబు,కామేశ్వరరావు, అడబాల చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు..

డ్రెయినేజీ సమస్యలకు కారకుడు బుచ్చయ్యే...

ప్రజాశక్తి- కడియం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న స్టాలిన్

కడియం మండలం దుళ్ళ గ్రామంలోని ఎర్ర కాలనీ అండర్ వాటర్ డ్రెయినేజీ, సంపు సమస్యల కారకుడు బుచ్చయ్య చౌదరియేనని వైసిపి మండల అధ్యక్షుడు వై.సతీష్‌చంద్రస్టాలిన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు విమర్శించారు. స్టాలిన్, గిరజాల బాబు స్థానిక నాయకులతో కలిసి, దుళ్ళ పంచాయతీ వద్ద సర్పంచ్ కొండపల్లి పట్టియ్య సోమవారం విలేకర్ల సమావేశాన్ని నిర్వమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దుళ్ల ఎర్ర కాలనీకి సంబంధించిన అండర్ వాటర్ డ్రెయినేజీ, సంపు సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో నారా లోకేష్ పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్న సమయంలో పైలెట్ ప్రాజెక్టుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దుళ్ళ గ్రామాన్ని ఎంపిక చేశారన్నారు. ఈ విషయం బుచ్చయ్యకు, దుర్గేష్‌కు తెలియదా అని ప్రశ్నించారు. ఆ సమయంలో వైసిపితో పాటూ కందుల దుర్గేష్, అప్పటి సర్పంచి కొండయ్య మాస్టారు కూడా దీన్ని వ్యతిరేకించారన్నారు. కాని ఎంఎల్ఎ బుచ్చియ్య చౌదిరి దీని కోసం రూ.4.85 కోట్లు విడుదల చేయించారన్నారు. ఇప్పుడు సమస్య ఎవరిదో ఎప్పటిదో తెలీయనట్లు మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. టిడిపి ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి, జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ తో కలిసి, ఈవిషయాన్ని రాజకీయం చేయడానికి చేసే ప్రయత్నం మాత్రమే అనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. టిడిపి హయాంలో అవగాహన లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, నేడు నిందలు వేయడం, దానికి కందుల దుర్గేష్ వంత పాడడం దారుణమన్నారు. స్వప్రయోజనాల కోసం ఇలా దిగజారడం తగదన్నారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.25 లక్షలు అవసరం అవుతాయన్నారు. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైసిపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాతపూడి బాబి, తోకల శ్రీనివాస్, ఈలి గోపాలం, నామాల సరోజిని, సన్నపు బ్రహ్మానందం, కోసూరి లక్ష్మీనారాయణ, వట్టి శివ పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలంలో విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

విగ్రహం వద్దే నిరసన తెలుపుతున్న మహిళలు

వివాదాస్పద స్థలంలో విగ్రహావిష్కరణతో వివాదం రాజుకుంది. నాలుగు నెలల క్రితం తాడిపర్రు గ్రామంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేయాలని గౌడ సామాజిక వర్గం నిర్ణయించింది. సర్పంచ్ అనుమతితో గ్రామంలోని ఒక స్థలంలో ఏర్పాటు చేయాలని భావించింది. ఈ స్థలంలో విగ్రహాన్ని నిర్మించవద్దని, అది ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుందని మరో సామాజిక వర్గం వారు అభ్యంతరం తెలిపారు. ఈ కారణంగా వివాదం నెలకొంది. గ్రామంలో అనేక విగ్రహాలు ఉన్నప్పటికీ, వాటికి లేని ఆంక్షలు బిసి కులస్తులైన గౌడ వర్గీయులకు విధించడం అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఈ విషయం ఆర్‌డిఓ కోర్టులో ఉంది. ఆ ప్రాంతంలో 144 సెక్షన్ కూడా అమలవుతోంది. అయితే సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా పాపన్నగౌడ్ విగ్రహాన్ని అదే స్థలంలో మహిలలు ఆవిష్కరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, మహిళలకు అడ్డు చెప్పారు. వారు విగ్రహం వద్ద నిరసనకు దిగారు. ప్రతిష్టాపించిన విగ్రహాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించేందుకు వీలులేదని మహిళలు అధికారులను కోరారు. ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ ఆర్‌కె.నాయక్, ఎస్‌పి జగదీష్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ముందస్తు చర్యగా పికెటింగ్ చేపట్టినట్లు ఉండ్రాజవరం ఎస్ఐ కె.రామారావు తెలిపారు.

మెడికల్ క్యాంపును ప్రారంభిస్తున్న ఎమ్‌డి వంక రాజకుమారి

రవళి స్పిన్నర్స్‌లో మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని ఖండవల్లి గ్రామంలో రవళి స్పిన్నర్స్ ప్రాంగణంలో సోమవారం ఎఎసి రాజమండ్రి హాస్పటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ రవళి స్పిన్నర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంక రాజకుమారి ప్రారంభించారు. ఇఎస్ఐ పరిధిలో ఉన్న కార్మికులందరూ కార్పొరేషన్ అందించే సేవలను ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. తణుకు పరిసర ప్రాంతాల్లో యాజమాన్యం కార్మికులకు ఇఎస్ఐ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ, కుటుంబంలో అనారోగ్యం ఏర్పడినప్పుడు కార్మికులు ఈ సౌకర్యాలు సరిగా ఉపయోగించుకోవడం లేదన్నారు. ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లి ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇఎస్ఐ ఇలాంటి క్యాంప్ లు విరివిగా జిల్లా అంతటా పెట్టి కార్మికులుకు వివిధ వైద్య సౌకర్యాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డాక్టర్ ఎంఎం.హుస్సేన్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జగదీప్‌గాంధీ, డాక్టర్ సత్యం, డాక్టర్ సింహాద్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపిపి కుప్పాల పుట్టినరోజు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి ఎంపిపి కుప్పాల వెంకటకనకదుర్గారావు పుట్టిన రోజును సోమవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలంలో పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసిపి కార్యకర్తలు ఆయన్ని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్‌ను కట్ చేయించారు. దేవరపల్లి బాలదుర్గమ్మ యూత్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పంచారు. వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ట్రినిటీ హైస్కూలు విద్యార్థులకు సోమవారం వినియోగదారుల చట్టం - 2019పై అవగాహన కల్పించారు. హెచ్ఎం వి.భరత్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వినియోగదారుల చట్టంపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. అనంతరం వినియోగదారుల చట్టంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు భూహక్కు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ

అసైన్డ్ భూముల లబ్ధిదారులు ఎప్పటినుంచో పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించింది. మండలంలోని తహశీల్ధార్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో 2003లో ప్రభుత్వం ద్వారా డి పట్టాలు పొందిన 22 మంది లబ్ధిదారులకు 32.62 ఎకరాలకు సంబంధించి భూ హక్కు పత్రాలను ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ ఐ.కిషోర్ మాట్లాడుతూ 2003 సంవత్సరంలో పూర్వం ప్రభుత్వ భూమిని అసైన్మెంట్ చేసి డి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారుల్లో ఏ విధమైన అన్యాక్రాంతం చేయకుండా లబ్ధిదారులే సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఆ 22 మంది లబ్ధిదారులను గుర్తించి భూ హక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.పోతురాజు, ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సాగర్, రాయుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో పెద్దాపురం డివిజన్ రెడ్ క్రాస్ సొసైటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి డివిజనల్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు, అర్‌డిఓ జె.సీతారామారావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్, తహశీల్దార్ జితేంద్ర, కమిటీ సభ్యులు మట్టే సత్య ప్రసాద్, డివిఎస్.రాజు, డివిఆర్ పూ షా, సిహెచ్.విజయప్రకాష్, పాలచర్ల సీతాదేవి, తోట వీర రాఘవరావు, డాక్టర్ నాయని సురేష్, డాక్టర్ తాళ్లూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 120/2022
Between:
శ్రీమతి పెనుమాల లక్ష్మి నరసు -వాది
AND
పెనుమాల నరసింహారావు అండ్ అదర్స్ -ప్రతివాదులు
To:
D-1: పెనుమాల నరసింహారావు, తండ్రి: లక్ష్మణస్వామి, H.No. 302, ఇంద్రప్రస్థ అపార్ట్‌మెంట్స్, వాకలపూడి, కాకినాడ, కాకినాడ రూరల్ మండలం.
ఈ పై నెంబర్ దావాను వాది మీ పై మీరు వ్రాయించి ఇచ్చిన తనఖా బాకీ అసలు పాయిదా తాలూకు వసూలు మున్నగు పరిహారములు కోరుచూ దావా దాఖలు చేయుచున్నారు. సదరు దావాలో మీకు సమన్లు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం వాయిదా 08-12-2023వ తేదీ అయి వున్నది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10.30 గం॥ ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. అట్లు కాని యెడల మీ పరోక్షమును దావా తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీ కుచ్చర్లపాటి తాతాజీరాజు
శ్రీ గుత్తుల శ్రీనివాసరావు
అడ్వకేట్, ముమ్మిడివరం
ముమ్మిడివరం సెల్: 9440041751
ది.18-11-2023 సెల్:9440528135

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 23/2023
O.S. No. 64/2014
Between:
M/s. NSL Krishna Veni Sugars Ltd., Ramakrishnapur Village, rep. by its Authorised Person, N.Bhaskara Rao ...DHr
AND
1. Ch.Varahalu, S/o. Sathibabu, age 30 years, Agriculture & Business,.
2. Gudubelli Lova Raju, S/o. Veera Swamy, age 40 yrs, (Both are R/o. Koduru (V), Rowthulapudi (M), Kakinada Dist., ...JDrs
పై నెంబరు E.P. లో 1 & 2 JDrs నకు డిక్రీ హోల్డరు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను 1 & 2 JDrs వారిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక త్రిప్పివేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, ది. 28-11-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
పి.రాజు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866857216

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 28/2023 in
O.S. No. 48/2014
Between:
M/s. NSL Krishna Veni Sugars Ltd., Ramakrishnapur Village, rep. by its Authorised Person, N.Bhaskara Rao ...DHr
AND
B.Arjuna Rao and 2 Others ...JDrs
JDr No-2:
L.Thrimurthulu, S/o. not known, Major, Agriculture & Business, R/o. Pathakottam Village, Kotanandur Mandal, Kakinada District.
పై నెంబరు E.P. లో 2వ JDr నకు డిక్రీ హోల్డరు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను 2వ JDr వారిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక త్రిప్పివేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, ది. 28-11-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
పి.రాజు, అడ్వకేట్
పిఠాపురం, సెల్: 9866857216

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 410/2023
Between:
ఐతే గుర్రయ్య -వాది
మరియు
ఇసరపు దుర్గారావు -ప్రతివాది
To:
ఇసరపు దుర్గారావు, వయస్సు 41 సం॥లు, S/o. పెంటయ్య, మున్సిపల్ ఉద్యోగి, R/o. డో.నెం. 16-33-65, సాంబమూర్తి నగర్, జ్యోతుల కాలనీ, కృష్ణుని గుడి దగ్గర, కాకినాడ, కాకినాడ జిల్లా. -ప్రతివాది
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 18-12-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలంగా తీర్మానించబడును.
యనమల రామం
కాకినాడ అడ్వకేట్, కాకినాడ
20-11-23 సెల్: 9848442583

IN THE COURT OF THE 3RD ADDL. DISTRICT JUDGE : KAKINADA
I.A. No. 436/2020
A.S.S.R. 1256/2020
Between :
SALADI TIRUPATHI VENAKTA SATYA SURYA PRAKASA RAO,
S/o. Veeraswamy, Hindu, Aged 58 Years, R/o. D.No. 76-4-32/4, Flat No. C2, Krishna Sai Apartments, Gandhipuram - 2, Rajahmundry. ...Petitioner / Appellant
and
SUNKARA PALLAM RAJU,
S/o. Veera Venkata Satyanarayana, Aged 38 Years, R/o. D.No. 17-1-46/1, Parlovapeta, Kakinada.
...Respondent / Plaintiff
పై నెంబరు పిటీషనులో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు / సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. 05-12-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం గం. 10-30 ని॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
M.R. SHARIEF
P. SATISH KUMAR
N. SATYANARAYANA
Advocates
#12-2-25, Dantuvari Street,
KAKINADA. Cell: 9948666679

మహారాజశ్రీ రాజమండ్రి 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 378/2023 in
O.S. 380/2016
Between:
దాసరి నానాజీ -పిటీషనర్ (4వ ప్రతివాది)
మరియు
తోట శ్రీనివాసరావు వగైరాలు
To:
R-3: కాజాల సీతారామ వెంకట సత్య నాగలక్ష్మి విజయకుమారి, W/o. కొల్లపర్తి వీర రాఘవులు, డో.నెం. 1-28, పొన్నమండ విలేజ్, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
R-4: కాలెపు సత్య మునిశేఖర్, S/o. వెంకట్రావు, డో.నెం. 49-2-69, సుబ్బారావుపేట, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.
నోటీసు
సదరు పై నెంబరు గల పిటీషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. దీని కారణంగా శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఉత్తర్వులు జారీ చేసినారు. సదరు పిటీషను ది. 4-12-2023 సంవత్సరం తేదీన వాయిదా అయియున్నది. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియచేయడమైనది.
రాజమండ్రి కె.వెంకట్రావు
25-11-2023 కె.శ్రీరామ మనోహర్
పిటీషనరు (4వ ప్రతివాది) తరపు న్యాయవాదులు
సెల్: 9440254625

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కొవ్వూరు
E.A. No. 13/2023
E.P. No. 164/2010
O.S. No. 115/2005
Between:
చుండ్రు వీర వెంకట సత్యనారాయణ -పిటీషనరు/ DHr
AND
1) మారెడ్డి వెంకట సత్యవతి (Since died)
2) మారెడ్డి సత్యనారాయణ (died)
3) మారెడ్డి త్రినాథ్ అప్పారావు
4) మారెడ్డి వినీల
-రెస్పాండెంట్లు/ JDr's & 3 & 4 Proposed Legal Representatives of 1st JDr
To:
మారెడ్డి వినీల, D/o. సత్యనారాయణ, హిందూ, వయస్సు 35 సం॥లు, అవివాహిత, R/o. భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
ప్రకటన
పై నెంబరు E.P గ్రంథములో మొదటి JDr చనిపోయినందున E.A. No. 13/2023 in E.P. No. 164/2010 in O.S. No. 115/2005 దాఖలు చేయడమైనది. ది. 8-12-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
సిహెచ్.వెంకటేశ్వరరావు
సిహెచ్.దత్తపుత్ర నిఖిత్
కొవ్వూరు పిటీషనరు తరపు న్యాయవాదులు
21-11-2023 రాజమండ్రి